క్లుప్తంగా

కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించాలి



భక్తాళాపురం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. సోమవారం భక్తాళాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 30రోజులు అవుతున్నా ధాన్యాన్ని కాంటాలు వేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మొలకెత్తిన, రంగుమారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. భక్తాళాపురం నుంచి నేలమర్రి వెళ్లే ప్రధాన రహదారిని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధి అండతో కబ్జా చేశారని.. దానిని వెంటనే రెవెన్యూ అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, బెల్లకొండ శ్రీరాములు, చింతం వెంకటేశ్వర్లు, కుందూరు వెంకట్‌రెడ్డి, యాట ఉపేందర్, ధర్మానాయక్, దాచేపల్లి భరత్, జూకూరి అంజయ్య, సామ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

సూర్యాపేటటౌన్ : రాష్ట్ర నూతన సచివాలయంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఫైల్‌పై సీఎం కేసీఆర్ తొలి సంతకం చేయడాన్ని హర్షిస్తూ కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని డీఐఈఓ కార్యాలయంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం సంఘం నాయకులు మంత్రి జగదీశ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఐఈఓ జానపాటి కృష్ణయ్య, కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు మారం హేమచందర్‌రెడ్డి, గునగంటి వెంకటేశ్వర్లు, చీకూరి కృష్ణ, నవీన్‌కుమార్, ఈశ్వర్, పుల్లయ్య, రత్నకుమారి, గునగంటి రమేష్, కొల్లు శ్రీనివాస్, ఉపేందర్, దశరథ, రమేష్, భగత సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి డ్యాన్స్ శిక్షణ

అర్వపల్లి : వేసవి సందర్భంగా రుద్ర డ్యాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో మంగళవారం నుంచి జిల్లాలోని నాలుగు ప్రాంతాల్లో డ్యాన్స్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సినీ కొరియోగ్రాఫర్, అర్వపల్లి వాసి కుంభం మహేష్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. మంగళవారం తుంగతుర్తిలో, 3న అర్వపల్లి, సూర్యాపేటలలో, 4న తిరుమలగిరిలో డ్యాన్స్ శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. నెలరోజులపాటు ఈ తరగతులు ఉంటాయని తెలిపారు.


రైతులకు అండగా ప్రభుత్వం



కాసర్లపహాడ్ కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న సామేలు

అర్వపల్లి : వడగళ్లు, అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు చెప్పారు. కాసర్లపహాడ్ గ్రామంలో సోమవారం సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేల చొప్పున నష్ట పరిహారం చెల్లిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొర్ర వెంకన్న, లింగస్వామి, కేంద్రం నిర్వాహకులు, రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

యూత్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పేరాల ప్రవీణ్



నియామకపత్రాన్ని అందజేస్తున్న రవి

నాగారం : మాదిగ జేఏసీ యూత్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన పేరాల ప్రవీణ్‌మాదిగ సోమవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి నియామకపత్రాన్ని అందజేశారు.

బొడ్రాయికి పూజలు

చిలుకూరు : చిలుకూరు మండల కేంద్రంలో ఈ నెల 7వ తేదీన నూతన బొడ్రాయి, ముత్యాలమ్మ గుడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఉండడంతో సోమవారం పాత బొడ్రాయి, ముత్యాలమ్మ దేవాలయాలను దేవాలయాల కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో తొలగించారు. బొడ్రాయి తొలగించిన స్థానంలో నూతన బొడ్రాయిని ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు.

వాడవాడలా మేడే వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో మేడే ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడల్లో జెండాలను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో కార్మిక సంఘాలు, పార్టీలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేటలోని జనరల్ ఆస్పత్రిలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ



తిరుమలగిరిలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిశోర్



దురాజ్‌పల్లి : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



దురాజ్‌పల్లి : సూర్యాపేటలో మేడే వేడుకల్లో పాల్గొన్న మల్లు నాగార్జునరెడ్డి, మల్లు లక్ష్మి



దురాజ్‌పల్లి : సూర్యాపేటలో జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



తుంగతుర్తిలో జెండా ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు



చివ్వెంల : ఎర్ర సూర్యాతండాలో మేడే వేడుకల్లో పాల్గొన్న కార్మికులు



సూర్యాపేట : జెండా ఆవిష్కరిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు



మద్దిరాలలో జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ కార్మిక సంఘం నాయకులు



తిరుమలగిరిలో జెండా ఆవిష్కరిస్తున్న బహుజన కార్మిక సంఘం నాయకులు



అర్వపల్లిలో హమాలీ సంఘం ఆధ్వర్యంలో..



నూతనకల్‌లో జెండా ఎగరవేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు



ఆత్మకూర్ (ఎస్) : జెండా ఆవిష్కరిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు



సూర్యాపేటలో జెండా ఆవిష్కరిస్తున్న తాపి పనివారల సంఘం నాయకులు



పెన్‌పహాడ్‌లో బీఆర్ఎస్‌కేవీ జెండా ఎగరవేస్తున్న కార్మికులు



మద్దిరాలలో జెండా ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య



దురాజ్‌పల్లి : ప్రజాపంథా ఆధ్వర్యంలో..



నూతనకల్‌లో సీపీఐ నాయకులు..



నాగారంలో జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు



నాగారం : ఈటూరులో జెండా ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

మహిళల అభివృద్ధికి కృషి



లింగంపల్లిలో కుట్టుమిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏపూరి సోమన్న

నూతనకల్ : సమాజంలో మహిళల అభివృద్ధి కోసం వైఎస్సార్‌టీపీ పనిచేస్తోందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఏపూరి సోమన్న అన్నారు. సోమవారం లింగంపల్లి, మాచనపల్లి గ్రామాల్లో ఉచితంగా ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి గౌరవమైన గుర్తింపు పొందాలనే ఆలోచనతో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల శిక్షణను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల నాగన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి ధనియాల శంబేనాయుడు, దున్నపోతుల చంద్రశేఖర్, సంద వెంకన్న, చింతకుట్ల పరమేష్, గాజుల సురేందర్, పంతం మణెమ్మ, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

గంగదేవమ్మ పండుగ



వర్ధమానుకోటలో గంపలతో ఊరేగింపుగా వెళ్తున్న యాదవ భక్తులు

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో గంగదేవమ్మ పండుగను యాదవ భక్తులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తొలి రోజు బోనాలు, గంపలను అలంకారప్రాయంగా తయారు చేసుకొని గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపు వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిని శోభ లింగమల్లు, ఎంపీటీసీ ఇరెటి స్వప్నఅంజయ్య, బండగొర్ల ఎల్లయ్య, యాదవ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అర్వపల్లి : మండల పరిధిలోని అడివెంల విద్యుత్ ఉపకేంద్రం ఏరియాలో 33కేవీ విద్యుత్ లైన్లకు చెట్ల కొమ్మలు తగులుతున్నందున వాటిని తొలగించుటకై మంగళవారం ఉదయం 7.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మండల డిస్కం ఏఈఈ వాస శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెట్ల కొమ్మల తొలగింపు దృష్ట్యా అడివెంల సబ్‌స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం, అడివెంల, కొమ్మాల, వేల్పుచెర్ల, రామన్నగూడెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట మండల పరిధిలోని సపావట్ తండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉప్పల లక్ష్మమ్మ సైదులు, ఉప సర్పంచ్ సురేందర్, కార్యదర్శి అరుణ, డాక్టర్లు స్రవంతి, సబిత, స్వరూప, రాణి, వార్డు మెంబర్లు, ఆశా వర్కర్లు అంగన్‌వాడీ టీచర్లు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : అంధత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కూరం మణి వెంకన్న అన్నారు. సోమవారం వర్ధమానుకోట గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. వైద్యసిబ్బంది గ్రామంలో 105 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిని శోభలింగమల్లు, ఎంపీటీసీలు వడ్డే పరశురాములు, ఈరేటి స్వప్నఅంజయ్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ కె.ఉమ పాల్గొన్నారు.

కోడూరులో ఘనంగా సౌడమ్మ జాతర



సౌడమ్మ దేవాలయం వద్ద భక్తులు



సౌడమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

అర్వపల్లి : కోడూరు గ్రామంలో రెండేళ్లకోసారి జరిగే సౌడమ్మ దేవత జాతర సందర్భంగా సోమవారం యాదవులు గంపలు, బోనాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. అలాగే ఆకుమంచమ్మ దేవతకు బోనాలు సమర్పించారు. భారీ వర్షం పడటంతో జాతరకు వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

జాతరలో ప్రముఖుల పూజలు

కోడూరులో జరుగుతున్న సౌడమ్మ దేవత జాతరకు సోమవారం పలువురు ప్రముఖులు హాజరై పూజలు చేశారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఈ ఆలయానికి చేరుకొని యాదవులతో పాటు ఊరేగింపులో పాల్గొని పూజలు చేశారు. అలాగే రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్‌లు హాజరై వేర్వేరుగా పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బొడ్డు రామలింగయ్య, దేశగాని పాపయ్యగౌడ్, రషీద్, సర్పంచ్ గుయ్యని బాబు, ఎంపీటీసీ గంట సుమలతయల్లయ్య, వల్లపు సోమయ్య, నిద్ర సంపత్, సంతు, సంపత్, సతీష్, గంట యల్లయ్య, మెండె సురేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



తిరుమలగిరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తిరుమలగిరి : మండల కేంద్రంలో రైతు రాశి ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎండీ నెమురుగొమ్ముల మహేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, వైస్ చైర్మన్ ఎస్.రఘునందన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, సోమ శ్రీను, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే..

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని నెల్లిబండ తండాలో సీసీ రోడ్లను సోమవారం ఎమ్మెల్యే కిశోర్ ప్రారంభించారు. అనంతరం దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖోక్యానాయక్ తండాలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

చివ్వెంల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న జేపీఎస్‌ల సమ్మె సోమవారం కొనసాగింది. ఈ సమ్మెలో మండల అధ్యక్షుడు కొప్పుల బక్కయ్య, పవన్ కుమార్, మధు, అరవింద, రజినీ, సంతోష్, కవిత, మల్లయ్య, సైదులు, నగేష్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : తమ సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం నాలుగో రోజు కొనసాగింది. సమ్మెలో రమేష్, దివ్యభారతి, సతీష్‌కుమార్, శివకుమార్, రాజేష్, చంద్రశేఖర్, రమేష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ యూనియన్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె సోమవారం నాలుగవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, యాకూబ్‌రెడ్డి, సరళ, భీమ్‌జా, సరిత, కిరణ్, రాధిక, సురేష్, విజయ్ పాల్గొన్నారు.

అర్వపల్లి : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ జేపీఎస్‌లు, ఓపీఎస్‌లు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సమ్మెకు ఎంపీఓ ఉపేందర్‌రావు, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు రవీందర్‌రెడ్డి, భద్రమ్మ, మాగి నాగయ్య మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్‌లు, ఓపీఎస్‌లు నవీన్‌రెడ్డి, నారాయణమూర్తి, నెహ్రూనాయక్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, జ్యోతి, మహాలక్ష్మి, ఫర్హాన, కావ్య, మాధవిక పాల్గొన్నారు.



చివ్వెంలలో సమ్మె నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు



తిరుమలగిరిలో కళ్లకు రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలుపుతున్న కార్యదర్శులు

తుంగతుర్తి : మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మె సోమవారం 4వ రోజుకు చేరింది. సమ్మెకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు మద్దతు తెలిపారు. సమ్మెలో జేపీఎస్‌లు నోముల జగదీశ్, వెంకటలక్ష్మి, కృష్ణ, నజీర్, భీమారెడ్డి, శ్రీధర్, నవీన్, దత్తు, శ్వేత, శ్రీకాంత్, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

నాగారం : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని జేపీఎస్‌ల సంఘం మండల అధ్యక్షుడు కొమ్ము అరుణ్ అన్నారు. సోమవారం 4వ రోజు మండల కేంద్రంలో చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్‌లు శోభన్, వీరేందర్, భవాని, శ్రీనివాస్, సతీష్, వెంకటేష్, జిందగిరి, సంతోష్, శివ, అంబేద్కర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల నాయకులు మంగ అన్నారు. మండల కేంద్రంలో జేపీఎస్‌లు చేస్తున్న నిరసన దీక్ష సోమవారం 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ సరోజకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గంట మహేష్, రేసు తరుణ్, నాతి రమేష్, రాజు, విజయేందర్, లలిత, ఉమ, తేజశ్రీ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో..



అర్వపల్లిలో..



నాగారంలో..



తుంగతుర్తిలో..

అకాల వర్షంతో అన్నదాతల అవస్థ

చివ్వెంల : అకాల వర్షంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. రాశుల్లోకి నీరు చేరడంతో వాటిని తొలగించి ఆరబెట్టుకునేందుకు రైతులు ఇబ్బందులు పడ్డారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల వ్యాప్తంగా కోతకు సిద్ధంగా ఉన్న వరి, ఐకేపీ కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని వర్షాల నుంచి కాపాడుకోవడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐకేపీ కేంద్రాల్లో పట్టాలు సరిపడా లేకపోవడం, కొన్ని కేంద్రాల్లో భూమి చదునుగా లేకపోవడంతో ధాన్యం రాసులు తడిసి మొలకెక్కుతున్నాయి. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఐకేపీ కేంద్రాల్లోకి నీళ్లు చేరాయి.

తిరుమలగిరి : తిరుమలగిరి మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ జలమయమయ్యాయి. కాంటాలైన ధాన్యం బస్తాలు తడిశాయి.



చివ్వెంల: ధాన్యంలోకి చేరిన నీటిని తీస్తున్న రైతు

తెలంగాణ భరోసా సభ పోస్టర్ల ఆవిష్కరణ

నడిగూడెం : హైదరాబాద్‌లో ఈనెల 7న నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలన పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గడిచిన 9సంవత్సరాలలో ఆయన అన్ని వర్గాల ప్రజలను కేవలం గొర్రెలు, బర్రెలకే పరిమితం చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నేలమర్రి శ్యామ్, నాయకులు మంజుల, శ్రావణ్, సురేష్, గోపాలకృష్ణ, తరుణ్ పాల్గొన్నారు.